తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం

14 సెప్టెంబర్ 2026

పేజీలు : 8

Follow :


## నిజామాబాద్ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**నిజాంబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 జనం సాక్షి:**

ఇందూరు నగర వాసులకు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నగర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, విఘ్నేశుని కృపతో ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ప్రకృతి సిద్ధమైన మట్టి వినాయకులను పూజిస్తూ, పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రులు ప్రజల మధ్య ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని, భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. నిజామాబాద్ నగరంలో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ఆయన తన శుభాకాంక్షల సందేశాన్ని విడుదల చేశారు.

**నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి**

విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అర్వింద్ ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన ప్రజలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ తొలిపూజ అందుకునే వినాయకుడు విఘ్నాలను తొలగించి, ప్రతి ఒక్కరి జీవితంలోనూ కొత్త వెలుగులు నింపాలని ప్రార్థించారు. ఉత్సవాలను ప్రజలంతా పండుగ వాతావరణంలో, శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి విగ్రహాలను పూజించాలని, ఐక్యతను చాటేలా వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు మరోసారి వినాయక చవితి హార్ధి శుభాకాంక్షలు తెలియజేశారు.


**కల్వకుంట్ల కవిత.**

నిజామాబాద్ మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సి మరియు తెలంగాణ రక్షణ సేన ఫౌండర్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కవిత నిజామాబాద్ జిల్లా ప్రజలకు పవిత్ర వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

విఘ్నాధిపతి, ప్రథమ పూజ్యుడైన శ్రీ లంబోదరుని ఆశీస్సులతో నిజామాబాద్ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం మరియు సిరులు వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు. గణనాథుని అనుగ్రహంతో ప్రతి ఒక్కరూ తలపెట్టిన పనుల్లో విజయాలు సాధించాలని, సమాజంలో శాంతిభద్రతలు, సౌభాగ్యాలు వర్ధిల్లాలని కోరుకున్నారు. గణేష్ నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య పర్యావరణ హితంగా జరుపుకోవాలని కవిత పిలుపునిచ్చారు.

**నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా.**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు మరియు శ్రేయోభిలాషులకు మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్వదినాన ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తొలిపూజ్యుడైన విఘ్నేశుడి కృపతో నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి జీవితంలోనూ విఘ్నాలు తొలగిపోయి సర్వత్ర శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.




**... నగర మేయర్ ఉమారాణి.**

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కూరాయల ఉమారాణి నగర ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, కార్పొరేటర్లకు, రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, మహిళలకు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నగర ప్రగతికి, స్వచ్ఛ నిజామాబాద్ నిర్మాణానికి అందరూ ఐక్యతతో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు.

## జిల్లా ప్రజలకి వినాయక చవితి శుభాకాంక్షలు

### నిజామాబాద్ సీపీ పోతరాజు సాయి చైతన్య, కలెక్టర్ భవేష్ మిశ్రా, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి

**నిజామాబాదు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 జనంసాక్షి:**







నిజామాబాద్ నగరంతో పాటు జిల్లా ప్రజలందరికీ నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పోతరాజు సాయి చైతన్య, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి లు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, జిల్లాలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోత్సవాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పవిత్రమైన వినాయక చవితి వేడుకలను ప్రజలంతా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా,అత్యంత శాంతి భద్రతల నడుమ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీపీ సూచించారు. ఉత్సవ కమిటీల నిర్వాహకులు పోలీసు శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను విధిగా పాటించాలని కోరారు. ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని, ఉత్సవాలు సజావుగా సాగేలా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన వినాయకుని ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు. పర్యావరణానికి హాని కలుగని విధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.




## వీఎస్ఎస్ఎస్ నేతృత్వంలో విజయదశమి పురస్కారాలు..

### 25లోపు దరఖాస్తు చేసుకోవాలి..

### - వీఎస్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**




విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వీఎస్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవకులకు,పలు రంగాల్లో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు, కవులు, కళాకారులు, పురోహితులు, విద్య, వైద్య, సంస్కృతిక, సామాజిక, సాహిత్యం, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పం, జానపదం, కోలాటం రంగాల్లో రాణిస్తున్న వారితోపాటు వివిధ రంగాల వారికి జాతీయ స్థాయి దసరా పురస్కారాలు ప్రదానం చేయడం జరుగుతుందని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు.ఆసక్తిగల వారు సెప్టెంబర్ 25లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8977748838,7013954138 నెంబర్లను సంప్రదించగలరని వారు తెలిపారు.

## విఘ్నాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి

### గణనాథుడిని వేడుకున్న టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 జనంసాక్షి:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించే వినాయక చవితి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖ శాంతులు, సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు.వినాయక మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు. పండుగను కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జరుపుకోవడం ద్వారా సోదరభావం, సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని గణనాథుడిని ప్రార్థిస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు.రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉచిత మట్టి గణపతుల పంపిణీ

**ధర్మపురి జగిత్యాల జిల్లా సెప్టెంబర్13(జనంసాక్షి) :** ధర్మపురి లోపర్యావరణ పరిరక్షణ, ప్రజల్లో పర్యావరణంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఈరోజు ధర్మపురి పట్టణంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నరసింహ రెడ్డి , సబ్ ఇన్స్పెక్టర్లు సదాకర్ పాల్గొని భక్తులకు మట్టి గణపతులను వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందిఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఇంట్లో గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కావడంతో పాటు పర్యావరణానికి నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు.అందుకే "మట్టి గణపతి పర్యావరణానికి మేలు" అనే సందేశంతో ప్రజలకు ఉచితంగా మట్టి గణపతులను అందిస్తున్నామని చెప్పారు. మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు మన సంప్రదాయాలను కూడా పరిరక్షించుకోవచ్చన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాబోయే



వినాయక చవితి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలని, మట్టి గణపతులను ప్రతిష్టించి ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,ఎండోమెంట్ రాష్ట్ర జెయింట్ కన్వీనర్ బొగ రవి కుమార్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కన్వీనర్ కస్తూరి రాజన్న,సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్, పల్లర్ల సురేందర్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు తిరుమందాస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్, ఎండోమెంట్ కో కన్వీనర్ కలకోట రాజు, బీజేవైఎం నాయకులు మండలజీ సూరజ్, పట్టణ ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్, కార్యదర్శి ఠాగూర్ రాకేష్, ఎండోమెంట్ నాయకులు మరియాల అనూష, రాపర్తి ప్రభాకర్, దేవిటి శ్రీకాంత్ , కనపర్తి భాస్కర్,మండల నాయకులు రంగు శ్రీధర్, కొత్తకొండ రాజు, తోట శ్రీనివాస్, కాసారపు వెంకటేష్, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్, మెరుగు శేఖర్, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాల పంపిణీ చేసిన నాయకులు

**గన్నేరువరం, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గన్నేరువరం మండల కేంద్రంలో మట్టి గణపతి విగ్రహాల ఉచితంగా భక్తులకు అందజేశారు. గన్నేరువరం గ్రామ సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు, గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ తో కలిసి బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు కాలుష్యానికి గురికాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. రసాయనాలు, ఇతర హానికర పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణపతులనే వినియోగించాలని సూచించారు."పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. మట్టి గణపతుల ప్రతిష్టాపనతో నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మచ్చ సాయికృష్ణ, సందవేణి ప్రశాంత్, మచ్చ బాలరాజు, మునిగంటి లింగయ్య, టేకు అనిల్, కుర్ర హరీష్, రవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిరిసిల్ల టౌన్ 1 మట్టి వినాయకుడిని పూజించాలి



సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 13 (జనం సాక్షి) ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా పిలుపునిచ్చారు.ఆదివారం సిరిసిల్ల గాంధీచౌక్ వద్ద బి,ఆర్,ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.రసాయన రంగులు,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండి, మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని సూచించారు.పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అలాగే సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మిత్రులకు బి,ఆర్,ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను అందించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతుల వాడకం వల్ల వాటికున్న రసాయనాల వల్ల నీటిలో కరగలేవని, కాలుష్యం ఏర్పడుతుందని, మట్టి వినాయకుని పూజించడం శ్రేష్టమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి, బి,ఆర్,ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, గూడూరి ప్రవీణ్ బొల్లి రామ్మోహన్, కుంభాల మల్లారెడ్డి, బత్తుల వనజ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ దితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో సర్దార్ పటేల్ విగ్రహానికి శుద్ధి

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 13 (జనం సాక్షి)** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం సిరిసిల్లలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానంలోకి ప్రవేశించగా, సెప్టెంబర్ 17న సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలో ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలతో వెనకడుగు వేస్తున్నాయని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలం

### కాంగ్రెస్ శ్రేణులకు నాయకుల పిలుపు

**గంభీరావుపేట సెప్టెంబర్ 13 జనంసాక్షి;** ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో టీపీసీసీ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓటు కేవలం హక్కు మాత్రమే కాదని, ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన సాధనమని అన్నారు. ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిళ్లు, తప్పుడు ప్రచారాలకు లోనుకాకుండా ప్రతి ఓటరు స్వేచ్ఛగా తన నిర్ణయాన్ని తీసుకుని ఓటు వేయాలని సూచించారు. యువత, మహిళలు, తొలిసారి ఓటు హక్కు పొందిన వారు ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు.'మన ఓటు.. మన హక్కు.. మన భవిష్యత్తుకు బాట' అనే నినాదంతో ప్రతి ఇంటికీ ఓటు హక్కు ప్రాధాన్యతను తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు హాజరయ్యారు. మండల ఉపాధ్యక్షులు కిషన్‌గౌడ్, జోగు సురేష్, పట్టణ, మండల కార్యవర్గ సభ్యులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సమస్యల పరిష్కారానికి సీఎం కృషి..

### ఈ నెల చివర్లో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ.. కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి..

**గంభీరావుపేట సెప్టెంబర్ 13 జనంసాక్షి;** సిరిసిల్ల నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఈ నెల చివర్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించి బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలు, ఇసుక, మట్టి మాఫియాలు పెరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని, సిరిసిల్ల నియోజకవర్గానికి తొలి విడతగా 3,500 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు పెట్రోల్ బంకులు, ఎరువుల విక్రయ కేంద్రాలు, గ్యాస్ కేంద్రాలు, సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణ సమస్యను సామరస్యంగా పరిష్కరించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. దళితులు, బడుగు బలహీనవర్గాలు, మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.



**కుటుంబాలకు పరామర్శ..**

గ్రామంలో పలువురు కుటుంబాలను కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించారు. దుంపల బల్లవ్వ, వంగ లింగారెడ్డి కుటుంబాలను కలిసి వారి పరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్శ హనుమాన్లు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, జగదంబ తండ సర్పంచ్ రమేష్, భూక్య విట్టల్, భాస్కర్, బలరాం, బాల్రెడ్డి, రాజనరసింహారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకేంద్రం చైర్మన్ గా మామిళ్ల శ్రీనివాసులు

**ముస్తాబాద్ సిస్టంబర్ 13 (జనం సాక్షి)**



ముస్తాబాద్ మండలం తెర్లు మద్ది గ్రామంలో పాలకేంద్రం చైర్మన్ గా మామిళ్ల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాజు లింగం, సత్తయ్య, బత్తుల బాలయ్య, ఎల్లయ్య, ఈసరి కిషన్, చేలకపల్లి రాజు, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, కట్ట బాపూరావు, ఈసారి కృష్ణ, పాల్గొన్నారు.

# ఓట్లను కాపాడే బాధ్యత బి,ఎల్,ఏ లది

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూరదేవరాజు..



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి)** రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లే కీలకమని ఓట్లను కాపాడే బాధ్యత వార్డు అధ్యక్షులు, బి,ఎల్,ఏ లదని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరదేవరాజు స్పష్టం చేశారు. సిరిసిల్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల కు సంబంధించిన ఓటర్ లిస్టు తప్పుల తడకగా ఉందని, దీంతో ఓట్లు మిస్సయ్యేలా ఉన్నాయనిపేర్కొన్నారు. వార్డు అధ్యక్షులు, పట్టణ కమిటీ కీలకంగా పని చేయాలని, ఏ ఒక్క ఓటు మిస్ కాకుండా చూడాలని, రానున్నటువంటి రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటే కీలకం కనుక ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని సూచించారు. ఓట్లపై బిజెపి కుట్ర పన్నుతుందని, కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న 70 లక్షల ఓట్లను తీసేసే కుట్ర జరుగిందని, అప్రమత్తంగా ప్రతి ఒక్కరూ ఓటు ఇప్పించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. వార్డు అధ్యక్షులు కీలకమని తెలిపారు, మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో ప్రధానిగా సోనియా గాంధీని రానున్న రోజుల్లో చూడాలని, అందుకే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన కేటీఆర్, మన ప్రాంతంలో ఉన్నట్లు లేరని అన్నారు. బి,ఆర్,ఎస్ ఎమ్మెల్యేలు అత్యంత దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ప్రజల్లో వాళ్లకు స్థానం లేదన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ రాష్ట్రంలో, బిఆర్ఎస్ పార్టీలు దళితులను అవమానపరుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చాకే ఇచ్చిన హామీల కన్నా ఎక్కువ ఇచ్చిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ వచ్చాక 70 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ, ఒకటో విడతలో 30 వేల ఇందిరమ్మ ఇండ్లు, రెండవ విడతలో రెండు వేలఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. ఓట్లను కాపాడే బాధ్యత వార్డు అధ్యక్షులు, బి,ఎల్,ఏ లది అని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకునూరి బాలరాజు, కూరపాటి శ్రీశైలం, వెంగల లక్ష్మీ నరసయ్య, నీలి రవీందర్, బైరగోని రమేష్, కంసాల మల్లేశం మల్యాల నాగరాజు ఆడపిల్ల ప్రసాద్ సబ్బని వేణు తదితరులు పాల్గొన్నారు.



# చల్లూర్ లో నేతాజీ యూత్ క్లబ్ ఫ్రెండ్లీ ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్

**వీణవంక సెప్టెంబర్ 13(జనంసాక్షి)** వీణవంక మండలంలోని చల్లూర్ గ్రామ నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి,ప్రైజ్ మని.8000 పర్లపల్లి టీమ్ గేలుచుకోగా ప్రైజ్ మని.4000 రూ..చల్లూరు టీమ్ గెలుచుకుంది.ఈ టోర్నమెంట్ విజయవంతానికి సహకారాలు అందించిన గ్రామ ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు,నేతాజీ యూత్ క్లబ్ కమిటీ సభ్యులకు గ్రామ యువకులందిరికి మా నేతాజీ యూత్ క్లబ్ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన గ్రంథాలయాన్ని వెంటనే ప్రారంభించాలి

## - డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్

### పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు మెరుగైన వసతులు కల్పించాలి



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 13, ( జనం సాక్షి)** నిర్మాణం పూర్తయిన నూతన గ్రంథాలయాన్ని వెంటనే ప్రారంభించి నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకురావాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ డిమాండ్ చేశారు.ఆదివారం డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయ భవనాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా నరేష్ పటేల్ మాట్లాడుతూ ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడుతున్న నేపథ్యంలో గ్రూప్స్, డీఎస్సీ, పోలీస్, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ప్రస్తుతం ఉన్న పాత గ్రంథాలయంలో స్థలాభావంతో అభ్యర్థులకు సరిపడా సీట్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం పూర్తయి సిద్ధంగా ఉన్నప్పటికీ ఇప్పటికీ ప్రారంభించకపోవడం సరికాదన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రైవేట్ స్టడీ సెంటర్లకు వేలాది రూపాయలు చెల్లించలేని పరిస్థితుల్లో ప్రభుత్వ గ్రంథాలయాలే వారికి ప్రధాన ఆధారమని పేర్కొన్నారు.నూతన గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, రోజువారీ పత్రికలు, మ్యాగజైన్లు, డిజిటల్ లైబ్రరీ, ఇంటర్నెట్, తాగునీరు, విద్యుత్, సరిపడా సీటింగ్, మరుగుదొడ్లు, మహిళా అభ్యర్థులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు. గ్రంథాలయాన్ని కేవలం పుస్తకాలు చదివే ప్రదేశంగా కాకుండా నిరుద్యోగ యువతకు ఉపయోగపడే ఆధునిక స్టడీ సెంటర్‌గా అభివృద్ధి చేయాలని అన్నారు.నూతన గ్రంథాలయాన్ని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని, లేకుంటే విద్యార్థులు, అభ్యర్థులు, యువతను కలుపుకొని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని నరేష్ పటేల్ హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, జిల్లా కమిటీ సభ్యుడు తిరుపతి, నాయకులు అరవింద్, వెంకటేష్, శిరిప్రసాద్, విష్ణు, శివ, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతినగర్‌లో నూతన ఫార్మసీ ప్రారంభం

**కాంనగర్ టౌన్, సెప్టెంబర్ 13, ( జనం సాక్షి)** కరీంనగర్ నగరంలోని జ్యోతినగర్ పాత డీఐజీ బిల్డింగ్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతినగర్ ఫార్మసీని మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునిల్ రావు, స్థానిక కార్పొరేటర్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ప్రజలకు మందులు అందుబాటులో ఉండేలా 24 గంటల సేవలతో పాటు ఇంటి వద్దకే మందుల పంపిణీ సదుపాయం కల్పించడం అభినందనీయమన్నారు. నాణ్యమైన ఔషధాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఫార్మసీ నిర్వాహకులకు సూచించారు.ఫార్మసీలో 24 గంటల పాటు మందుల విక్రయాలతో పాటు హోమ్ డెలివరీ సదుపాయం అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అత్యవసర సేవల కోసం 79933 47247 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫార్మసీ యాజమాన్యం, స్థానిక ప్రముఖులు, కాలనీవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితంగా వినాయక చవితి 39వ డివిజన్‌లో మట్టి విగ్రహాల పంపిణీ



**కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 13 ( జనంసాక్షి ) :** ప్రకృతిని కాపాడటమే పరమాత్మకు మనం అర్పించే నిజమైన భక్తి అని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్ పిలుపునిచ్చారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పర్యావరణ హిత చొరవలో భాగంగా 39వ డివిజన్ కార్యాలయంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా కార్పొరేటర్ మాసం గణేష్ భక్తులకు స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రసాయనిక రంగులతో చేసిన విగ్రహాల వల్ల నీరు, వాతావరణం కలుషితమవుతాయని, అందుకే భక్తిశ్రద్ధలతో మట్టి గణపతినే ఆరాధించి ప్రకృతిని రక్షించుకోవాలని సూచించారు. ఈ వినాయక చవితిని పర్యావరణహితంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపల్లి-జగిత్యాల హైవేపై సీసీ కెమెరాల ఏర్పాటు

## రోడ్డు భద్రత, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదం



**కొత్తపల్లి సెప్టెంబర్ 13( జనంసాక్షి)** ప్రజల భద్రత, రహదారి ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో కీలకమని ×అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ వెంకటరమణ రెడ్డి గారు, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు, రూరల్ ఏసిపి విజయ్ కుమార్ గారు మరియు కొత్తపల్లి సీఐ బి.కోటేశ్వరరావు గారి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై× వారు మాట్లాడారు. కొత్తపల్లి?జగిత్యాల హైవేపై ప్రజల భద్రతను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి గారు మరియు ఏసీపీ?రూరల్ విజయ్ కుమార్ గారు ఒ. కొత్తపల్లి సీఐ బి.కోటేశ్వర్ గారు గౌరవ అతిథులుగా హాజరయ్యారు ఒ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రధాన రహదారులు, హైవేలపై ఏర్పాటు చేసే సీసీ కెమెరాలు 247 నిఘా, వాహనాల కదలికల పర్యవేక్షణ, ప్రమాదాల గుర్తింపు, నేరాలకు సంబంధించిన ఆధారాల సేకరణ వంటి అంశాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా ప్రమాదాలు జరిగినప్పుడు సంఘటనకు సంబంధించిన దృశ్యాలను పరిశీలించడం ద్వారా దర్యాప్తును వేగవంతం చేయడానికి వీలుంటుందని పేర్కొన్నారు.కొత్తపల్లి?జగిత్యాల హైవేపై ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా వాహనాల రాకపోకలను పర్యవేక్షించడం, అనుమానాస్పద కదలికలను గుర్తించడం, రోడ్డు ప్రమాదాలపై తక్షణ స్పందనకు సహకరించడం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలను గుర్తించడం వంటి చర్యలకు మరింత అవకాశం కలుగుతుందని తెలిపారు. ఆధునిక సీసీ కెమెరా వ్యవస్థలలో హై-రిజల్యూషన్ వీడియో రికార్డింగ్, రాత్రి వేళల్లో నిఘా, వాహనాల నంబర్ ప్లేట్‌లను గుర్తించే సాంకేతికత, నిరంతర పర్యవేక్షణ వంటి సదుపాయాలు ఉండటం వల్ల హైవేలపై భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని వివరించారు. ప్రజా సేవలో నిమగ్నమైన సమాజ హితమైన కార్యక్రమాలు చేస్తున్న నరేందర్ రెడ్డి గారిని వారు ప్రత్యేకంగా అభినందించారు మరియు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టి సమాజానికి చేయూతని ఇవ్వాలని వారు కోరారు.డా. వి. నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ×, ప్రజా భద్రతకు తోడ్పడే సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రహదారులపై ప్రమాదాలను తగ్గించడంతో పాటు ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా లభించే భద్రతను సద్వినియోగం చేసుకుంటూ, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగించడం, వేగ నియంత్రణ పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించడం ద్వారా రహదారి భద్రతకు సహకరించాలని అధికారులు సూచించారు. సమాజ హితంగా సేవలు అందిస్తున్న నరేందర్ రెడ్డి గారిని పోలీసులు అందరూ అభినందించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ మరియు సూచన మేరకు వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు బజార్ న పడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది?

◆ రైస్ మిల్ ఇండస్ట్రీ యాజమాన్యం సమ్మె చేస్తుంటే ◆అసెంబ్లీలో చర్చించి వారి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత ప్రభుత్వానికి లేదా?
◆ రైస్ మిల్ ఇండస్ట్రీ సమ్మె వల్ల వందలాదిమంది కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ఉంది ◆ సమ్మె వల్ల స్థానిక. వలస కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారు
◆ సీఎంఆర్ పేరుతో మిల్లులను ఆగం చేయొద్దు ◆ఇండస్ట్రీ డెవలప్ కు ప్రభుత్వం చేయూతనివ్వాలి
◆అడ్డగోలు ఆంక్షలు షరతులతో రైస్ మిల్లుల మూసివేతకు కారణం కావొద్దు ◆ వెంటనే రైస్ మిల్ ఇండస్ట్రీ యాజమాన్యంతో చర్చలు జరపాలి
◆ ప్రభుత్వానికి ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబరు.పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ డిమాండ్

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :**
రాష్ట్రవ్యాప్తంగా వందలాది రైస్ మిల్స్ యాజమాన్యం కొన్ని రోజులుగా, తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలిపింది. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్,పెద్దపెల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ మాట్లాడుతూ,ప్రభుత్వ విధించిన నియమ నిబంధనలు రైస్ మిల్ ఇండస్ట్రీస్ ని మూసివేతకు గురి అయ్యే విధంగా ఉన్నాయని సీఎంఆర్ ల పేరుతో యాజమాన్యాన్ని రైస్ మిల్లులను వేధింపులకు గురి చేయడం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో బి గ్రేడ్ కింద రైతుల దగ్గర తీసుకున్న ప్యాడిని ఏ గ్రేడ్ కింద ఇవ్వాలని ఆంక్షలు రద్దు చేయాలని అన్నారు. ఎఫ్సిఐ. సివిల్ సప్లై. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైస్ మిల్ ఇండస్ట్రీ తో దోబూచులాట ఆడుతున్నారని ఇప్పటికే రైస్ మిల్లులు నష్టాల ఊబిలో కు రుకపోయి బ్యాంకులకు ఈఎంఐ. అప్పులు వారి సొంత ఆస్తులు ప్రాపర్టీస్ అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని. ఇది ఇండస్ట్రీ డెవలప్ కు నష్టం జరుగుతుందని కడారి సునీల్ అన్నారు వేగవంతంగా అభివృద్ధి చెందే క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం మూలంగా రైస్ మిల్ ఇండస్ట్రీ నష్టాల ఊబిలో కూరుకుపోవడం దానికి కారణం ప్రభుత్వాల వైఫల్యాలు ప్రధాన కారణం అన్నారు రైస్ మిల్ఇండస్ట్రీకి పెట్టిన అడ్డగోలు షరతులు కండిషన్లు టార్గెట్లు రద్దుచేసి ఇండస్ట్రీ నిలబడడానికి ప్రభుత్వం చేయుత అందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది ఇండస్ట్రీ నష్టాలు జరిగి మూసివేత దిశగా వస్తే వందలాదిమంది స్థానిక వలస కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఇప్పటికే సమ్మె వల్ల కార్మికులు అర్ధాకలితో అలమటిస్తూ ఉన్నారని. ప్రభుత్వం వెంటనే రైస్ మిల్ యాజమాన్యాలతో చర్చలు జరిపి వారికి అండగా నిలిచి రైస్ మిల్ ఇండస్ట్రీ రోడ్డున పడకుండా



కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు లేని పక్షంలో రైస్ మిల్ ఇండస్ట్రీకి ప్రత్యక్ష మద్దతుగా ఆందోళనలు పోరాటాలు చేపట్టవలసి వస్తుందని కడారి సునీల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :**
మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం,అనే నినాదంతో గత 18 సంవత్సరాల నుండి ఉచితంగా మట్టి గణపతలను పంపిణీ చేయడం జరుగుతుందని సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ అన్నారు.నవరాత్రులలో అందరూ మట్టి గణపతిని పూజించాలని పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీ నగర్ లో సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణనాథులను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ,విఘ్నేశ్వర నవరాత్రులలో మట్టి గణపతిని ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకుందామని అన్నారు. గత 18 సంవత్సరాల నుండి యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆనందోత్సాహాల మధ్య ఎలాంటి అల్లర్లు లేకుండా శాంతి యుతంగా అందరూ నవరాత్రులు జరుపుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మనిశాంత్,ముఖ్య సభ్యులు విశ్వనాథ్, గాలిపెల్లి కుమార్,చాతల శివ,నిఖిలేష్,శ్రీమణి ఉద్భవ్, నీరజ్ కుమార్.ఇంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## ‘ఖని’లో ‘బెస్ట్ డ్యాన్సర్ కాంపిటీషన్-2026..

**- ప్రతిభకు అద్భుత వేదిక..విజేతలకు మెమోంటోలు..**
**- రెండు నెలల ఉచిత శిక్షణ..- 17లోగా రిజిస్ట్రేషన్ తప్పనిసరి..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
యువతలో దాగి ఉన్న డ్యాన్స్ ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించేందుకు ‘జీడీకే బెస్ట్ డ్యాన్సర్ కాంపిటీషన్-2026’ పేరుతో ప్రత్యేక డ్యాన్స్ పోటీని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీకి సంబంధించిన పోస్టర్‌ను గోదావరిఖని కృష్ణవేణి, ఎన్టీపీసీ స్కూల్స్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలోని కళా ప్రతిభను గుర్తించి, వారికి సరైన వేదిక కల్పించడం అభినందనీయమని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభకు మంచి గుర్తింపు తీసుకువస్తాయని పేర్కొన్నారు.సెప్టెంబర్ 20 (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి గోదావరిఖనిలోని దుర్గా నగర్, నెక్స్ట్ లెవెల్ జిమ్ ఎదురుగా ఉన్న కేవీఎస్ డ్యాన్స్ అండ్ ఫిట్‌నెస్ స్టూడియో కొత్త బ్రాంచ్‌లో ఈ డ్యాన్స్ పోటీలు నిర్వహించనున్నారు.ఈ పోటీలో పాల్గొనదలచిన ప్రతి డ్యాన్సర్ ముందుగా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.అందువల్ల డ్యాన్స్‌పై ఆసక్తి, ప్రతిభ ఉన్న యువతీ..యువకులు సెప్టెంబర్ 17లోగా తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.చివరి తేదీ అనంతరం రిజిస్ట్రేషన్లు స్వీకరించబడవని తెలిపారు.ఈ పోటీలో పాల్గొనే ప్రతిభావంతులైన డ్యాన్సర్లలో జూనియర్ సోలో విభాగం నుంచి బెస్ట్ 5, సీనియర్ సోలో విభాగం నుంచి బెస్ట్ 5 ప్రతిభావంతులను ఎంపిక చేయనున్నారు.ఎంపికైన ప్రతిభావంతుల్లో వారి ప్రదర్శన, నైపుణ్యం ఆధారంగా ప్రథమ, ద్వితీయ స్థానాలను నిర్ణయించనున్నారు.వెస్ట్రన్, ఫోక్ క్యాటగిరీలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు మెమెంటోలతో పాటు రెండు నెలల ఉచిత డ్యాన్స్ శిక్షణ అందించనున్నారు.అదేవిధంగా ఎంపికైన మిగిలిన ముగ్గురు ప్రతిభావంతులకు కూడా రెండు నెలల ఉచిత డ్యాన్స్ శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పూర్తి వివరాలకు మాస్టర్ కె.విద్యాసాగర్ ఫోన్ నంబర్ల 8639669102,9848264613లో సంప్రదించాలని కోరారు.




## క్రీడాకారులు కోల్ ఇండియాకు ప్రాతినిధ్యం వహించాలి..

**- సింగరేణి డీజీఎం (సివిల్) వరప్రసాద్..**

గోదావరిఖని, జనంసాక్షి :
డబ్ల్యూపీఎస్-జీఏ 2026-27 క్రీడల్లో భాగంగా సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 పరిధిలో ఉద్యోగులకు నిర్వహిస్తున్న అంతర్గత డబ్ల్యూపీఎస్-జీఏ 2026-27 క్రీడల్లో ఆదివారం సీఈఆర్ క్లబ్‌తో టేబుల్ టెన్నిస్, షెటిల్స్ బ్యాడ్మింటన్, బాడీ



బిల్డింగ్,పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడలు ప్రారంభమయ్యాయి.ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా డీజీఎం (సివిల్) కేడీఎన్ వరప్రసాద్ హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.నెక్స్ట్ లెవెల్ క్రీడా పోటీలలో పాల్గొని కోల్ ఇండియా స్థాయికి ఎంపిక కావాలన్నారు.ఈ పోటీల్లో ఆర్జీ-1 ఏరియా పరిధిలోని వివిధ గనులు, విభాగాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూపీఎస్-జీఏ గౌరవ కార్యదర్శి జి.హనుమంతరావు, కో-ఆర్డినేటర్ గాండ్ల రాజయ్య, వివిధ గనుల క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరిఖని బాపూజీనగర్‌లో భారీ వినాయక విగ్రహం ఏర్పాటు..

గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక బాపూజీనగర్‌లో ఎత్తైన భారీ మహాగణపతి విగ్రహాన్ని నెలకొల్పారు.గోదావరిఖని రాజా యూత్ ఆధ్వర్యంలో అతిపెద్ద భారీ వినాయకుని విగ్రహాన్ని చౌరస్తా నుంచి ఊరేగింపుగా బాపూజీ నగర్ తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మేయర్ మహంకాళి స్వామి,సిఐ ఇంద్రసేనారెడ్డి,కార్పొరేటర్లు దూళికట్ట సతీష్, గట్ల రమేష్,ముస్తఫా, సీనియర్



పాత్రికేయులు, స్వచ్ఛంద సంఘాల గౌరవ అధ్యక్షులు దయానంద్‌గాంధీ,ఎస్సీఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కవ్వంపెల్లి సతీష్,దావూ రమేష్, కోదండ రామాలయ కమిటీ మెంబర్ మిడిదొడ్డి ప్రవీణ్,కార్యక్రమ నిర్వాహకులు రాజ్ యూత్ నాయకులు,మహంకాళి యూత్ నాయకులు పాల్గొన్నారు.కోదండ రామాలయం అర్చకులు గోవర్ధనగిరి శశిధర్‌చారి పూజా కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూ భక్తిశ్రద్ధలతో ర్యాలీ కార్యక్రమం చేపట్టి బాపూజీనగర్‌కు మహాగణపతి విగ్రహాన్ని తీసుకొచ్చారు.మహిళలు మంగళారతులతో స్వాగతం పలకగా అధిక సంఖ్యలో యువత,బాపూజీనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు యజమానులతో ప్రభుత్వం చర్చలు జరపాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :**
గత 4 రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న రైస్ మిల్లు యజమానులకు మద్దతుగా ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ రైస్ మిల్ ఏరియా కెనాల్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ,రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి,సమ్మెను నివారించి,పరిశ్రమను నడిపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రంలో 2 లక్షల మంది, పెద్దపల్లి జిల్లాలో 8వేల మంది కుటుంబాలు రైస్ మిల్లు పరిశ్రమపై ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారని అన్నారు, గుమస్తాలు, ఆపరేటర్స్,మహిళా కూలీలు,లారీ డ్రైవర్స్, హమాలీలు తదితర కేటగిరీలుగా పనిచేస్తున్నారని అన్నారు, పరిశ్రమల అభివృద్ధి పేరుతో 100 మందికి కూడా ఉపాధి కల్పించని కార్పొరేట్, మల్టీనేషన్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలైన రైస్ మిల్లు యజమానుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడం అన్యాయం, గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్లు యజమానులకు రావలసిన తొమ్మిది వేల కోట్ల రూపాయలు పెండింగ్ పెట్టారని, ఇంకా అనేక సమస్యలు రైస్ మిల్లు పరిశ్రమను వెంటాడుతున్నాయని, వీటన్నింటికీ పరిష్కారం చూపించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాని దేనని అన్నారు. అందుకే రైస్ మిల్లు యజమానుల తో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి, సమ్మెను నివారించి, పరిశ్రమను నడిపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, సిఐటియు మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు, రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మాచారి,బండారి స్వామి,బచ్చన్ దేవ్,స్వామి, లింగయ్య,సది, మహేష్,శీను, మహేందర్,విలాస్,శంకరయ్య,రమేష్,ఓదెలు,కుమార్,సంపత్,ప్రభాకర్,ఎల్లయ్య,రవీందర్,రాజు,ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సగర్వంగా జరుపుకుందాం



## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీనర్సయ్య

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 జనం సాక్షి:** ముమ్మాటికి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా సగర్వంగా జరుపుకుందామని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నర్సయ్య అన్నారు. ఆదివారం బాల్కొండ మండలకేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా.. తెలంగాణకు మాత్రం మరో 13 నెలల పాటు నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల నెత్తుటి పంజా నుంచి విముక్తి దక్కలేదు. దేశమంతా మువ్వన్నెల జెండాతో సంబరాలు చేసుకుంటుంటే.. తెలంగాణ ప్రజలు మాత్రం రజాకార్ల మారణకాండలో నరకయాతన అనుభవించారు.నిజాం సంపద వెనుక తెలంగాణ రైతుల రక్తం, చెమట ఉంది. పన్నుల పేరుతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తూ.. ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే నిజాం మాత్రం గడీల్లో విలాసవంతమైన జీవితం గడిపాడు.కాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు బలవంతపు మతమార్పిడులు, గ్రామాల దహనం, దోపిడీలు, హత్యలు, హిందూ ఆచారాలపై దాడులతో తెలంగాణలో భయానక వాతావరణం సృష్టించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ నరమేధం సాగించారు.పరకాల ఘటన రజాకార్ల క్రూరత్వానికి నిదర్శనం. మువ్వన్నెల జెండా ఎగరేయడానికి సిద్ధమైన నిరాయుధ దేశభక్తులపై రజాకార్లు విచక్షణారహితంగా కాల్పులు జరిపి వందలాది మందిని పొట్టనపెట్టుకున్నారు. అందుకే పరకాలను తెలంగాణ జలియన్‌వాలాబాగ్‌గా పిలుస్తారు.నిర్మల్ గడ్డపై రాంజీ గోండ్‌తో పాటు వెయ్యి మంది ఆదివాసీ యోధులను నిజాం సైన్యాలు ఒకే మర్రిచెట్టుకు ఉరితీశాయి. చరిత్రలో నిలిచిన 'వెయ్యి ఊడల మర్రి' తెలంగాణ వీరుల త్యాగానికి నిలువెత్తు సాక్ష్యం.

బైరాన్‌పల్లిలో రజాకార్ల పైశాచికత్వం పరాకాష్టకు చేరింది. గ్రామాన్ని కాపాడుకునేందుకు పోరాడిన 90 మందికి పైగా గ్రామస్థులను హతమార్చడంతో పాటు.. మహిళలు, చిన్నారులపై కూడా దారుణాలకు పాల్పడ్డారు. అక్కడి అమరధామం నేటికీ ఆ రక్తచరిత్రను గుర్తుచేస్తోంది.రజాకార్ల నరమేధాన్ని ఆపేందుకు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయాత్మకంగా రంగంలోకి దిగారు. 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో ప్రారంభమై.. భారత సైన్యం తాకిడికి కేవలం ఐదు రోజుల్లోనే నిజాం సైన్యం లొంగిపోయింది.1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మహత్తరమైన విమోచన దినం. నిజాం లొంగిపోయి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో తెలంగాణ ప్రజలు నిజాం-రజాకార్ల సంకెళ్ల నుంచి విముక్తి పొంది భారతావనిలో అంతర్భాగమయ్యారు. ఇంతటి మహోజ్వల విమోచన చరిత్రను కాంగ్రెస్ పాలకులు చరిత్ర పుటల్లో తగిన స్థానం ఇవ్వకుండా పక్కనపెట్టారు. మైనారిటీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ అమరవీరుల త్యాగాలను విస్మరించారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా 'ప్రజాపాలన దినోత్సవం' పేరుతో సెప్టెంబర్ 17 విమోచన చరిత్రను మరుగునపరుస్తోంది.తెలంగాణ ఉద్యమ సమయంలో సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం మాట తప్పారు. ఎంఐఎం మెప్పు కోసం 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం' పేరుతో అసలు విమోచన చరిత్రను పక్కకు నెట్టారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పేర్లు వేరైనా.. మజ్లిస్ విషయంలో వారి రాజకీయ వైఖరి ఒక్కటే. ఓట్ల కోసం ఎంఐఎంను ప్రసన్నం చేసుకోవడం కోసం తెలంగాణ విమోచన చరిత్రను, అమరవీరుల త్యాగాలను పక్కనపెట్టారు. నిన్న కేసీఆర్ కారు స్టీరింగ్‌ను మజ్లిస్ చేతిలో పెడితే,నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే రాజకీయాన్ని కొనసాగిస్తోంది.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని దశాబ్దాలుగా పోరాడింది బీజేపీ. ఎల్.కె. అద్వానీ నుంచి చెన్నమనేని విద్యాసాగర్‌రావు, బండారు దత్తాత్రేయ, ఇంద్రసేనారెడ్డి తదితర నాయకుల వరకు లాఠీ దెబ్బలు, జైళ్లను సైతం లెక్కచేయకుండా ఈ పోరాటాన్ని కొనసాగించారు.పాలకుల నిర్లక్ష్యానికి ముగింపు పలుకుతూ.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తొలిసారి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించింది. అప్పటి నుంచి ప్రతి ఏటా ఈ చారిత్రక దినాన్ని ఘనంగా నిర్వహిస్తోంది.తెలంగాణ విమోచన పోరాటం ఒక్క మతానికి చెందినది కాదు.. భారతదేశం కోసం జరిగిన మహత్తర పోరాటం. తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లా ఖాన్, వందేమాతరం రామచంద్రరావు వంటి దేశభక్తులతో పాటు.. కొమురం భీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొము రయ్య, స్వామి రామానంద తీర్థ తదితరుల త్యాగాలు తెలంగాణ విమోచన చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. ఇది విలీనం, సమైక్యత లేదా పేర్ల మార్పు కోసం జరిగిన పోరాటం కాదు.. రజాకార్ల నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు లభించిన విమోచనం. పరకాల వీరుల రక్తం, బైరాన్‌పల్లి ఆడబిడ్డల కన్నీళ్లు, నిర్మల్ వెయ్యి ఊడల మర్రి సాక్షిగా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా సగర్వంగా జరుపుకుందాం. నిజాం-రజాకార్ మనస్తత్వానికి తావులేని తెలంగాణ కోసం అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం అన్నారు .ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లాప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మల్కన్నగారి మోహన్, బాల్కొండ మండల అధ్యక్షులు అంబటి నవీన్, కిసాన్ మోర్చా మం, అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి ముస్కు నర్సయ్య, ఉపాధ్యక్షులు తోట చిన్నయ్య, నాయకులు ముస్కు భూమేశ్వర్, లింగాగౌడ్,దినేష్, సత్యనారాయణ, లింగం, రాంకిషన్, బీజేపీ, కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మట్టి వినాయకుల పంపిణీ



సుల్తానాబాద్,సెప్టెంబర్ 13(జనంసాక్షి) : ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ ఆవరణలో ఆదివారం,మట్టి వినాయకులను మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు కృష్ణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వైస్ చైర్మన్ అంతటి పుష్పలత గాజుల రాజమల్లు ,ఈర్ల స్వరూప శేఖర్ , కందునూరి సమత కుమార్, అమీర్శెట్టి శ్రావణి రాకేష్, గాదాసు మంజుల రవీందర్ గారు. గరిగే శోభ శ్రీనివాస్,తొర్రికొండ ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### బాధిత కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం ఐదు వేలు అందజేత

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** మండలంలోని ఐత్ రాజ్ పల్లి గ్రామానికి చెందిన,తోటి రైతు ఈర్ల శంకరయ్య మరణించడంతో,కరీంనగర్ డైరీ సభ్యత్వం మృతుడు కలిగి ఉండడంతో,వారి దహన సంస్కారాలకై 5000/- లు సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ ఆదివారం,అందజేశారు. ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ భూమేష్ కుమార్‌తో పాటు ఉపసర్పంచ్ దాసరి మధు సూదన్ రెడ్డి,పాల ఉత్పత్తి దారుల సంస్థ ఐత్‌రాజ్‌పల్లి ప్రెసి డెంట్ కల్వల సంపత్,సెక్రెటరీ తిప్పారపు అనిల్, సూ పెర్వైసర్ దుర్గ ప్రసాద్,గాదాసు నర్సయ్య,తొంటి సదయ్య, ఈర్ల మల్లయ్య,ఈర్ల సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులైనా కళాకారుల కల నెరవేరలేదు

## మేనిఫెస్టోలో పెట్టిన జీవోను అమలు చేసి కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 జనం సాక్షి:** తెలంగాణ ఉద్యమంలో ఊరూర తిరిగి ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన అర్హులైన కళాకారులకు సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలని నిరుద్యోగ కళాకారుల జిల్లా అధ్యక్షుడు చిట్టి బాబు, ప్రధాన కార్యదర్శి మహేందర్, కోశాధికారి రమేష్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పి వెయ్యి రోజులు పూర్తి అయిన కళాకారులకు ఉద్యోగాల కల నెరవరేలేదన్నారు.శాసనసభలో కళాకారుల పై కపట ప్రేమను చూపుతూ మాట్లాడిన సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు.సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల కోసం మేనిఫెస్టోలో పెట్టిన జీవోను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.వెంటనే నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చే దిశగా కార్యచరణ రూపొందించాలని, లేనిపక్షంలో 33 జిల్లాల కళాకారులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతమన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా అర్హులైన కళాకారులు అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.కళాకారుల జీవితాలు ఎంతో దుర్భరంగా మారాయన్నారు. ఆనాడు ఉద్యమం కోసం చేస్తున్న ఉద్యోగాలు పనులు వదిలేసి ఉద్యమించామని, ఈనాడు ఉపాధి లేక ఇల్లు గడవని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కళాకారులు అందరికీ న్యాయం చేస్తామని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 550 మందికి సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారనీ, అసలైన అర్హులైన నిజమైన కళాకారులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా అర్హులను గుర్తించి ఉద్యోగాలు కల్పించి, మా కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఎన్నికల్లో కళాకారులను ఆదుకుంటామని వెయ్యి ఉద్యోగాలు ఇస్తామని మాట ఇవ్వడం జరిగిందనీ,గాంధీభవన్ లో మేనిఫెస్టోలో కూడా పెట్టారని, ఆనాటి పిసిసి అధ్యక్షులు ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పాటై రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎంతోమంది ఎమ్మెల్యేలను మంత్రులను అధికారులను కలిసిన లాభం లేకుండా పోయిందనీ, ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు, కాంగ్రెస్ నాయకులు అర్హులైన కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారధిలో వెయ్యి ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని కోరారు.నిన్న జరిగిన శాసనసభలో సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కళాకారులను ఆదుకుంటామని కాలయాపన మాటలు మాట్లాడారు తప్ప, కళాకారుల బతుకుల లో వెలుగులు నింపాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని తెలుస్తుందన్నారు. ప్రభుత్వం కళాకారులను ఆదుకోకుంటే తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాలోని కళాకారులను కలుపుకొని రాష్ట్రస్థాయిలో నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.

# అలరించిన పూర్వ విద్యార్థుల సమావేశం

## హుజురాబాద్ లో.. 37 సంవత్సరాల తర్వాత కలుసుకున్న.. పూర్వ విద్యార్థులు

## ప్రభుత్వ హై స్కూల్లో 1989 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సందడి



**హుజురాబాద్, సెప్టెంబర్ 13 ( జనం సాక్షి) :** హుజురాబాద్ పట్టణం లోని మధువని గార్డెన్ లో ఆదివారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో 1989 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ఆనాటి ఉపాధ్యాయులతో పాటు సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తాము చదువుకున్న పాఠశాలను సందర్శించి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా స్వాగతం పలకడంతో పాటు ఘనంగా సన్మానించారు. నాటి ప్రభుత్వ హైస్కూలు ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే తాము ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డామని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో పాఠశాలను పరిరక్షించడంతోపాటు, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నట్టు పూర్వ విద్యార్థులు తెలిపారు. 37 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులను కలుసుకోవడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. భవిష్యత్తులోనూ ఇలాగే సమావేశాలు నిర్వహించుకోవాలని పాఠశాల అభివృద్ధికి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. నాడు ప్రభుత్వ పాఠశాలను ఒక ప్రైవేటు పాఠశాల లాగా నడిపించారని, విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేశారని, నేడు అన్ని రంగాల్లో విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు ఆలేటి మదన్ మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కవ్వ లక్ష్మారెడ్డి, గూడూరు మల్లారెడ్డి, గుజ్జుల నారాయణరెడ్డి, దొనకొండ ప్రభాకర్ రెడ్డి, రాధా కిషన్ పాల్గొన్నారు. 1989 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు శనిగరపు నరేందర్, గోలి సురేష్, పోన్నోజు సంతోష్ కుమార్, అనుముల ప్రవీణ్ శర్మ, అక్కినపల్లి అనిల్ కుమార్ తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. కార్యక్రమానికి సమన్వయకర్తలుగా బొమ్మ కంటి మురళీధర్, కొల్లూరు అనిల్ కుమార్ వ్యవహరించారు.

# తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శిగా మారుతి ప్రకాష్ నియామకం



తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి

హైదరాబాదులో నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు, నాయకులు

**కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 13 ( జనంసాక్షి ) :** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శిగా మారుతి ప్రకాష్‌ను రెండోసారి నియామకం అయ్యాడు. ఈ మేరకు హైదరాబాద్ నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పద్మశాలి ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి చేతుల మీదుగా మారుతి ప్రకాష్ నియామక పత్రాన్ని అందుకున్నారు

కరీంనగర్ జిల్లాకు చెందిన మారుతి ప్రకాష్ విద్యాభ్యాసం నుండి పద్మశాలి సమాజ అభివృద్ధి, సంఘ సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరిచి సంఘంలో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పద్మశాలి యువజన సంఘం ప్రచార కార్యదర్శిగా 15 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించి సంఘం బలోపేతానికి కృషి చేశారు. అనేక ప్రజా సమస్యలతో పాటు చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘంలో రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి తన సేవలను అందించారు. సంఘం పట్ల ఆయన చూపిన నిబద్ధత, మీడియా రంగంలో చేసిన కృషిని గుర్తించిన నాయకత్వం ఆయనను మరోసారి రాష్ట్ర స్థాయి మీడియా ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలను అప్పగించింది. కాగా ప్రకాష్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ కు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) రాష్ట్ర హౌసింగ్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. నియామక పత్రాన్ని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి, ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కంద గట్లస్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాజకీయ వ్యవహారాల కమిటీ రాష్ట్ర చైర్మన్ వాసాల రమేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు మెతుకు సత్యం, రాష్ట్ర కార్యదర్శి వొల్లాల కృష్ణహరి, అలుస భద్రయ్య, అఖిల భారత పద్మశాలి యువజన సంఘం జాతీయ ఇంచార్జి అవ్వారి భాస్కర్, తదితరుల సమక్షంలో మారుతి ప్రకాష్ నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మారుతి ప్రకాష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రెండోసారి బాధ్యతలను అప్పగించిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి సమాజ అభివృద్ధి కోసం మీడియా వేదికను సమర్థవంతంగా వినియోగిస్తూ, సంఘం కార్యక్రమాలు, సమస్యలు, డిమాండ్లు ప్రజలకు మరియు ప్రభుత్వానికి చేరేలా నా వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పద్మశాలి సమాజానికి మీడియా పరంగా బలమైన గొంతుకగా నిలిచి, సంఘం అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. మారుతి ప్రకాష్ నియామకం పట్ల ఎమ్మెల్సీ ఎల్. రమణ, పద్మశాలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకటరమణ, వైస్ చైర్మన్ జక్కని అనిత, తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటరమణ, మాజీ ఎంపీ, వరంగల్ కూడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం తో పాటు పలువురు జిల్లా నాయకులు ప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులనే పూజిద్దాం

## యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ కల్చరల్,సెప్టెంబర్ 13 (జనంసాక్షి): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా కరీంనగర్ నగరంలోని 42వ డివిజన్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు డివిజన్ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, నీటి కాలుష్యం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో పాటు ప్రమాదకర రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, నదులు, ఇతర జలాశయాల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడి, జలచరాలు, ఇతర జీవజాలానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అందించిన మట్టి వినాయక విగ్రహాలతో పాటు, యాదగిరి సునీల్ రావు తన సొంత నిధులతో అదనంగా 300 మట్టి గణపతి విగ్రహాలను కొనుగోలు చేసి డివిజన్ ప్రజలకు పంపిణీ చేశారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను నగర ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగర ప్రజలకు, భగత్ నగర్ 42వ డివిజన్ వాసులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి డివిజన్ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విగ్రహాలను స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రముఖులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక సేవలకు ‘స్వర్ణ నంది పురస్కారం’

**కరీంనగర్ కల్చరల్ ,సెప్టెంబర్ 13, ( జనం సాక్షి)**

ఆధ్యాత్మిక, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ కి చెందిన శ్రీ బూరుగుపల్లి మఠం గంగాధర స్వామికి ప్రతిష్ఠాత్మక ‘కళానిలయం స్వర్ణ నంది పురస్కారం?2026’ లభించింది. ఈ పురస్కారాన్ని హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కళానిలయం సాంస్కృతిక సంఘం సేవా సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు.

వీరశైవ ఆగమ జ్యోతిష్య వాస్తు వైదిక పురోహిత రత్న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బోగ్గులకుంటలోని సారస్వత పరిషత్‌లో కళానిలయం సాంస్కృతిక సంఘం సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువందనం, ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర స్వామి చేసిన సేవలను గుర్తించి పురస్కారంతో సత్కరించారు.

**26 సంవత్సరాలుగా సేవలు**

కళానిలయం సాంస్కృతిక సంఘం సేవా సంస్థ ద్వారా గత 26 సంవత్సరాలుగా కళలు, సాహిత్యం, సంస్కృతి, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలను నిర్వాహకులు అభినందించారు. ఆధ్యాత్మిక, అధ్యాత్మిక రంగాల్లో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర స్వామి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక పురస్కారంతో సత్కరించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళానిలయం ప్రతినిధులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, కళాకారులు, సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ..**

**కాంగ్రెస్ నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 జనంసాక్షి:** పర్యావరణాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాబోయే తరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పిలుపునిచ్చారు. 37వ డివిజన్ ఇంచార్జ్ కరిపే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ మన సంస్కృతికి, ఆనందానికి ప్రతీక అని, అయితే మనం పూజించే విగ్రహాల వల్ల పర్యావరణం దెబ్బతినకూడదని స్పష్టం చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీరు కలుషితమై భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

అందుకే ‘పర్యావరణాన్ని కాపాడుదాం – మట్టి గణపతినే పూజిద్దాం’ అనే సత్సంకల్పంతో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రకృతిని ప్రేమించడమే స్వామి వారికి మనం ఇచ్చే నిజమైన పూజ అని ఆయన పేర్కొన్నారు. స్థానికులు పెద్ద ఎత్తున మట్టి గణపతులను పొందడానికి ఈ పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్యాట విజయ లక్ష్మి, ప్రవీణ్ యాదవ్, ఎర్రం గంగాధర్, కో–ఆప్షన్ సభ్యులు మురళి, డివిజన్ అధ్యక్షులు ధాత్రిక భాస్కర్, బండారి రమేష్, మాజీ కార్పొరేటర్ సాయిలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



## కాళోజి నంది అవార్డుకు కరీంనగర్ మహిళా న్యాయవాది స్పందన ఎంపిక

**కరీంనగర్ లీగల్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి ):** కరీంనగర్ బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాది శ్రీమతి ఉల్లాల స్పందన ప్రతిష్ఠాత్మక కాళోజి నంది అవార్డుకు ఎంపికయ్యారు. కాళోజి తెలంగాణ మహిళా న్యాయవాదుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని శనివారం వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తంగిరాల మాధవి దేవి చేతుల మీదుగా స్పందన ఈ అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతిభ, సేవా కార్యక్రమాలు, న్యాయ రంగంలో విశిష్ట సేవలను పరిగణనలోకి తీసుకుని మహిళా న్యాయవాదులను ఎంపిక చేయగా, కరీంనగర్ జిల్లా నుంచి శ్రీమతి ఉల్లాల స్పందన ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, అసోసియేషన్ అధ్యక్షురాలు పెద్ది రాగిణి రాజ్, బార్ కౌన్సిల్ సభ్యులు సహోదర రెడ్డి, భానుచంద్రిక, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొని స్పందనను అభినందించారు.

### సర్ ప్రక్రియను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

కమ్మర్పల్లి సెప్టెంబర్ 12(జనంసాక్షి) మండలంలోని హస కొత్తూర్ గ్రామంలో స్పెషల్ క్యాంపెయిన్ డే,సర్ నోటీసుల ప్రక్రియలో భాగంగా అడిషనల్ కలెక్టర్ అండ్ లోకల్ బాడీస్ భుజంగారావు అకస్మాత్తుగా సందర్శించి సర్ ప్రక్రియలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి అన్నారు. సార్ నోటీసుల జారీ పంపిణీ ప్రక్రియ, ఫామ్ 6, ఫార్ 7, ఫామ్ 8 లాంటి ఏమైనా అప్లికేషన్లు వచ్చాయా లేవా అని బి ఎల్ వో లను అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నలిమెల గంగారెడ్డి ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల శ్రీకాంత్,బి ఎల్ వో లు ఉన్నారు.

## స్వర చిత్ర క్రియేషన్ పై రూపొందించిన "ఇష్టమే లేని దానికోసం" పాట విడుదల

### దులూరు గ్రామానికి చెందిన నిర్మాతలుగా అనుమల్ల మీనా

(కథలాపూర్ సెప్టెంబర్ 13 జనంసాక్షి) కథలాపూర్ మండలంలోని మారుమూల గ్రామమైన దూలూరు గ్రామానికి చెందిన అనుమల మీనా, మరియు మన్నెగూడెం గ్రామం అయినా హన్మాండ్ల జలంధర్ వీరిద్దరూ నిర్మాతగా "ఇష్టమే లేని దాని కోసం" పాటను నిర్మించడం జరిగింది. ప్రేక్షకుల నుంచి విశేష స్పందన స్వరచిత్ర క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందిన "ఇష్టమే లేని దాని కోసం" పాట ఇటీవల విడుదలై ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంటోంది. ప్రేమ, అనుబంధాలు, జీవితంలో ఎదురయ్యే సంఘర్షణలను ప్రతిబింబించేలా ఈ పాటను రూపొందించారు. పాటలోని కథనం, సంగీతం, సాహిత్యం, నటీనటుల అభినయం ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ పాటలో జగిత్యాల జిల్లా కి చెందిన ముద్దుబిడ్డ హీరో గా సందీప్ సక్సేన నటించగా, పులి పూజ హీరోయిన్‌గా నటించారు. వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాల్లో భావోద్వేగాలను సహజంగా కనిపించేందుకు చేసిన ప్రయత్నం ఆకట్టుకుంటోంది. మల్లేశం, జలంధర్ తమ పాత్రల్లో నటించి కథకు మరింత బలాన్ని అందించారు. చిన్నారి గణదక్ష బాలనటుడిగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాటకు దేవ పొన్నకంటి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించారు. కథలోని భావోద్వేగాలను తెరపై సహజంగా ఆవిష్కరించడంతో పాటు, ఆయన చూపించడంలో దర్శకత్వ ప్రతిభ కనిపిస్తుంది. కొత్త ప్రతిభను ప్రోత్సహిస్తూ, మంచి కథా భావనతో ఈ సంగీత ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంలో నిర్మాతలు కీలక పాత్ర పోషించారు. నిర్మాత అనుమల మీనా మాట్లాడుతూ ఇకముందు ఇలాంటివి చేయడానికి ప్రేక్షకుల ఆదరణ కావాలని తెలియజేశారు. పాటకు అజయ్ మెంగాని గానం అందించగా, శ్రీకాంత్ సాహిత్యం అందించారు. ప్రేమలోని బాధ, అనుభూతి, జ్ఞాపకాలను ప్రతిబింబించేలా సాహిత్యాన్ని రూపొందించారు. మహేందర్ శ్రీరాముల సంగీతం చాలా ఆకర్షణీయంగా, భావోద్వేగానికి మరింత గా పాట కీ బలాన్ని చేకూర్చింది. కెమెరా ద్వారా అందంగా చూపించడంలో కీలకంగా నిలిచాయి. అజయ్ రంగు ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించి, సన్నివేశాలలోని పాట మరియు ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌లో శ్రీను ( ఎన్ ఆర్ ఎస్ )సాయి తమ ప్రతిభను అందించారు. పాటకు అవసరమైన వాతావరణాన్ని, సన్నివేశాల రూపకల్పనను ఆకట్టుకునేలా తీర్చిదిద్దడంలో ఆర్ట్ విభాగం ప్రత్యేక కృషి చేసింది. ఈ పాట ప్రేక్షకుల్లో అభిమానం పెంచుతోంది అని నిర్మాతలు తెలియజేశారు.




## ఉచిత ఈఎన్టి సర్జరీ మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియం చేసుకోవాలి



హుజరాబాద్ , సెప్టెంబర్ 13 (జనంసాక్షి): ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ వరంగల్ ఆధ్వర్యంలో ప్రముఖ ఈ ఎన్ టి సర్జన్ డాక్టర్ ఆర్ శ్రవణ్ కుమార్ సేవలతో 15 సెప్టెంబర్ నుండి 19 సెప్టెంబర్ తేదీలలో ప్రత్యేక ఈ ఎన్ టి సర్జరీ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో చెవిలో నొప్పి లేదా వినికిడి తగ్గడం, తరచుగా జలుబు లేదా ముక్కు బ్లాక్ అవ్వడం, గొంతు నొప్పి లేదా మింగేటప్పుడు ఇబ్బంది అవడం, తలనొప్పి, సైనసైటిస్, చెవిలో మోగుడు శబ్దం, ముక్కు నుంచి రక్తస్రావం వంటి సమస్యలను చూసి చికిత్స ఇవ్వబడును అనారోగ్యాలపై నిపుణుల వైద్య పరీక్షలు, సలహాలు మరియు అవసరమైన చికిత్స అందించబడుతుంది. ఆరోగ్య శిబిరంలో భాగంగా ఉచిత ఓపి, ఎండోస్కోపీ పరీక్ష,వినికిడి పరీక్ష, థైరాయిడ్ పరీక్ష,మరియు రక్త పరీక్షల పైన కొంత డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిబిరం 15 సెప్టెంబర్ నుండి19 సెప్టెంబర్ తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అపోలో రీచ్ ఎస్ఎస్ఆర్ హాస్పిటల్, కొత్తపేట క్రాస్ రోడ్, ఆరెపల్లి, వరంగల్ లో నిర్వహించబడుతుంది. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది. మరిన్ని వివరాలకు 94598 75555 సంప్రదించాలని కోరారు.




## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులే మేలు

ఇల్లంతకుంటసెప్టెంబర్ 13(జనంసాక్షి ) ఎస్విఎస్ భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ సందేశంతో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్విఎస్ భారత్ గ్యాస్ నిర్వాహకులు నాలుమచు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎమ్ రాజు పాల్గొని మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్ . రాజు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను వినియోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలు తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూపాక్స్ గు నాగరాజ్ శర్మ, పాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్, నాయకులు అవారూ బాలయ్య, కొట్టే వెంకన్న, పురోహితులు ఎస్వి సంతోష్, గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు, ఎస్విఎస్ భారత్ గ్యాస్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

### కట్ట రాంపూర్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

కరీంనగర్ కల్చరల్,సెప్టెంబర్ 13 (జనం సాక్షి): వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మద పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ కట్ట రాంపూర్‌లోని మీ సేవ కార్యాలయంలో స్థానిక డివిజన్ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. వినాయక ఉత్సవాలు భక్తి, ఆనందానికి ప్రతీకగా నిలవాలని, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణహితంగా ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోందని తెలిపారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండపాల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగలకు తగలకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, మండపాల ఏర్పాటుతో ప్రజలకు, వాహనదారులకు, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
భక్తి ఉత్సవాలతో పాటు సామాజిక బాధ్యతను చాటేలా వినాయక నవరాత్రులను నిర్వహించి, పర్యావరణహిత ఉత్సవాలకు ఆదర్శంగా నిలవాలని ఆకుల నరసన్న, ఆకుల నర్మద కోరారు.

## మట్టి గణపతుల పంపిణీతో పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సాహం



సిరికొండ సెప్టెంబర్ 13 (జనం సాక్షి): వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. జీటీపీఎల్ మరియు కే6 న్యూస్ అధినేత సామ జయ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం సిరికొండ మండలం చిన్నవాల్గొట్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేబుల్ ఆపరేటర్ జితేందర్ చేతుల మీదుగా గ్రామ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కావడంతో పాటు పర్యావరణానికి హాని కలిగే అవకాశం ఉందని, అందుకే మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని నిర్వాహకులు సూచించారు. మట్టి గణపతి విగ్రహాలను వినియోగించడం వల్ల వినాయక నిమజ్జనం అనంతరం అవి సహజంగా నీటిలో కలిసిపోయి పర్యావరణానికి మేలు చేస్తాయని తెలిపారు. పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ముందస్తు వినాయక చవితి వేడుకలు..

### మట్టి వినాయకుడికి పూజలు నిర్వహించిన విద్యార్థులు..

### శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపల్ వసంత

గంభీరావుపేట సెప్టెంబర్ 13 జనం సాక్షి; మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ముందస్తు వినాయక చవితి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.వసంత ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వసంత విద్యార్థులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అండర్-15 చెస్ ఎంపికల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులు



కరీంనగర్ కల్చరల్, సెప్టెంబర్ 13, (జనంసాక్షి) యునైటెడ్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-15 చెస్ ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయి. పోటీల్లో బాలురు, బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. బాలుర విభాగంలో కట్టా శ్రీవాస్తవ్, వాసుదేవ్, విశ్రుత్ రామ్, కూన సదంజన, మన్వీర్ సింగ్, బాలికల విభాగంలో సామ సహస్ర రెడ్డి, కూన వైష్ణవి, లక్షణ, వాత్సల్య రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను చెస్ సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్, విశ్వనాథ్ ప్రసాద్, కొప్పర్తి శివయ్య, చీఫ్ ఆర్బిటర్ ప్రేమ్ సాగర్ అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి కరీంనగర్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువతలో చెస్‌పై ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి ఎంపిక పోటీలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.

